న్యూస్‌టుడే, ఎంవీపీకాలనీ

**నియోజకవర్గంలో చాలా ప్రాంతాలు ఉన్నాయి.. కానీ ఈ మూడు ప్రాంతాలు మాత్రమే ఇటీవల స్వచ్ఛభారత్.. స్వచ్ఛఅవార్డులు దక్కించుకున్నాయి. ఇక్కడ స్వచ్ఛభారత్ చక్కగా అమలవుతుందంటే అది ఏ ఒక్కరి వల్లో సాధ్యమయ్యింది కాదు. కొందరు దీనికి నేతృత్వం వహించినా అది సమష్టి విజయంతోనే సాకారమయ్యింది. తూర్పు నియోజకవర్గంలో జేఆర్ నగర్ నివాసుల సంక్షేమ సంఘం, ఎంవీపీకాలనీ సెక్టారు-4 నివాసుల సంక్షేమసంఘం, కిర్లంపూడి నివాసుల సంక్షేమ సంఘం ఈ ఘనతను సొంతం చేసుకున్నాయి.**



అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న జేఆర్‌నగర్ వాసులు

## సమష్టి కృషితో కాలనీల అభివృద్ధి

# అవును.. వాళ్లు సాధించారు

## స్వచ్ఛభారత్ అవార్డులు సొంతం చేసుకున్న నివాస సంక్షేమ సంఘాలు

### ఐకమత్యంగా అభివృద్ధి(జేఆర్‌నగర్)

జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న జేఆర్ నగర్ కాలనీని అక్కడ నివాసుల సంక్షేమ సంఘం అభివృద్ధి చేసుకున్నారు.

✦ తరచూ కాలనీవాసులకు పరిశుభ్రత, పచ్చదనంపై అవగాహన కల్పిస్తూ సదస్సులు నిర్వహిస్తారు. అందరిని చైతన్యవంతుల్ని చేయటం, జల సంరక్షణ పథకాలైన ఇంకుడు గుంతలకు ప్రాధాన్యం ఇస్తారు. అన్ని ఇళ్లకు ఇంకుడుగుంతులు ఏర్పాటు చేస్తారు

✦ మహిళలకు సంబంధించి అనేక సంక్షేమ కార్యక్రమాలను నిర్వహిస్తారు

✦ కాలనీవాసులకు ఆరోగ్యంపై అవగాహన సదస్సు నిర్వహిస్తారు

✦ కాలనీ అంతా విరివిగా మొక్కలు నాటి, వాటి సంరక్షణను కాలనీకి చెందిన పెద్దలే బాధ్యతలు తీసుకుంటారు.

✦ జీవీఎంసీ ద్వారా సంక్షేమ పథకాలను సక్రమంగా జరిగేలా పర్యవేక్షిస్తారు

✦ బహిరంగ ప్రదేశాల్లో మల మూత్ర విసర్జన, మద్యపానం వంటివి కాలనీలో నిషేధం


జేఆర్‌నగర్‌లో బుద్ధ పార్కు

### పచ్చదనంతో కనువిందు చేసేలా (ఎంవీపీకాలనీ సెక్టారు-4)

నగరంలోనే అతిపెద్దకాలనీగా పేరొందిన ఎంవీపీకాలనీలోని 12 సెక్టార్లలో ఒకటైన సెక్టారు-4లో అంతా పచ్చదనం కనిపిస్తుంది.

● సెక్టారు-4లో నిరుపయోగంగా ఉండే 2 ఎకరాల స్థలంలో జీవీఎంసీ సహకారంతో ఆహ్లాదాన్ని అందించే తీరిలో ప్రశాంతిపార్కును అభివృద్ధి చేశారు.


పచ్చదనంతో ప్రశాంతిపార్కు

● రహదారికి ఇరు వైపులా మొక్కలు నాటి, పార్కులో పచ్చదనం పెంపొందించారు. ● పార్కు ఆవరణలో వాకింగ్ ట్రాక్, యోగా మందిరం నిర్మించారు ● గ్రంథాలయాన్ని ఏర్పాటుచేశారు. ● నిరుపయోగంగా ఉండే జిమ్‌ను పునఃనిర్మించి, కాలనీవాసులకు అందుబాటులోకి తెచ్చారు. ● బహిరంగ మల మూత్ర విసర్జన లేకుండా రెండు సామాజిక మరుగుదొడ్లను నిర్మించారు. ● ప్రతీ నెలా స్వచ్ఛభారత్ విధిగా నిర్వహిస్తున్నారు.

### అవార్డులు..

**గత ఏడాది అక్టోబరు 2 నుంచి ఈ ఏడాది గాంధీ జయంతి వరకు ఆయా కాలనీల్లో పచ్చదనం, పరిశుభ్రతను పాటిస్తూ తరచూ స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని చేపడుతూ జిల్లా యంత్రాంగం ద్వారా స్వచ్ఛభారత్ అవార్డులను పొందారు. ఇటీవల కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు.**

### వ్యర్థాలు కనిపించవు (కిర్లంపూడి లేఅవుట్)...

బీచ్‌రోడ్డుకు ఆనుకుని ఉండే ఈ కాలనీలో రహదారులపై వ్యర్థాలు కనిపించవు. కాలనీ నివాసుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వ్యర్థాలు లేని రహదారులుగా కాలనీని అభివృద్ధి చేస్తున్నారు. ■ కిర్లంపూడి లేఅవుట్ నివాసుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శుభ్రత, పచ్చదనం, ఆరోగ్యం, స్మార్ట్‌సిటి, యోగా తదితర అంశాలకు సంబంధించి సదస్సులు నిర్వహించి చైతన్యంతుల్ని చేయటం ■ రహదారులపై వ్యర్థాలు వేయకుండా ప్రత్యేక చర్యలు. అన్ని మార్గాల్లో చెత్తకుండీలు ఏర్పాటు ■ కాలనీ అంతా అవగాహన కలిగించేలా ప్రచార బోర్డులు ఏర్పాటు ■ ఇతరులు కాలనీకి వచ్చినప్పుడు చిరునామాలు తెలుసుకునేందుకు ముఖ్యప్రాంతాల్లో మ్యాప్‌బోర్డులు ఏర్పాటు ■ వంటింటి వ్యర్థాలను పడేయకుండా ఇంట్లోనే ఎరువులు తయారీకి ప్రాధాన్యత ఇవ్వటం ■ కాలనీతో పాటు ఇళ్లలో కూడా మొక్కలు నాటేందుకు ప్రాధాన్యం.


వ్యర్థాలు లేని కిర్లంపూడి లేఅవుట్

### అందరి సహకారంతోనే..

ఒక్కరు అనుకుంటే అభివృద్ధి జరగదు. కాలనీలోని అందరి సహాయ సహకారాలతోనే ఇది సాధ్యమయింది. ప్రస్తుతం నివాసుల సంక్షేమ సంఘాల పాత్ర పెరిగింది. అందరూ సమష్టిగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారు. ప్రభుత్వం, పజాప్రతినిధుల సహాయ సహకారాలను కూడా అందిస్తూ సంఘాల ద్వారా కాలనీలు అభివృద్ధి చేస్తున్నారు. ప్రస్తుతం వచ్చిన అవార్డులు బాధ్యతలు మరింత పెంచుతాయి.



– డాక్టర్ కె.ఎస్.ఆర్.మూర్తి, జేఆర్‌నగర్ అధ్యక్షులు